ఎత్తయిన రోడ్డుమీదకు చేరుకుని, అవతలి వైపు చూడగానే అహ్లాదకరమైన దృశ్యం కనిపించింది.

దూరంగా పచ్చదనం సింగారించుకున్నట్టుగా ప్రకృతి అక్క డక్కడ బంగారు ఆభరణాల్లా అందంగా మెరుస్తూ గుడిసెలు వెండి వస్తువులను ధరించినట్టుగా ఎత్తయిన తెల్లని మేడలు. దూరంగా చెట్ల మధ్యనుంచి పొడుచుకు వచ్చిన శ్రీరాముని ఆలయ ధ్వజస్తంభం. కొంచెం వెనుకగా తగ్గులో ఆలయ శిఖరం. శిఖరం మీద ధ్వజస్తంభపు బంగారు పూతమీద సూర్యకిరణాలు పడి మెరుస్తున్నాయి.

నేను ఊరు వదలి వెళ్ళి వచ్చేటప్పటికి - అసలు పొంత ననేది లేదు. అప్పటికీ ఇప్పటికీ చాలానే మారిపోయింది - అనిపించింది తొలి క్షణంలో. ఈ ఊళ్ళో నన్ను గుర్తు పట్టేవా రున్నారా - అనుకున్నాను మరుక్షణంలో. ఎవరు గుర్తు పట్టినా, పట్టకపోయినా - నా శేష జీవితాన్ని ఇక్కడే గడపాలని నిర్ణయించుకున్నాను.


అంతదాకా బాగా నడచి నడచి అలసిపోయి ఉన్నాను. అదీగాక చేతిలో లగేజీ విపరీతమైన బరువుగా ఉంది. పైనుంచి గుండెలో కొద్దిగా దడ, ఆయాసం. కాలు కదపలేనట్టుగా కొద్దిసేపటివరకు అలా ఎత్తయిన ప్రదేశంలోనే నిలబడిపోయాను కింద లగేజీ పెట్టి.

తరువాత ఆలోచనల్లో పడిపోయాను. ఇంత దూరం ప్రయాణం శ్రమపడి బాగానే చేయగలిగాను కానీ, ఇక్కడ నే నేమి మిగుల్చుకుని వచ్చానో నా కింతవరకూ తెలియలేదు.

తండ్రులు, తాతలు సంపాదించిన స్థిరాస్తి చరాస్థు లేమైనా ఉన్నాయా - అంటే, వాటిని పాతిక సంవత్సరాల క్రితమే అమ్ముకుని వెళ్ళిపోయాను. ఈనాడు నాకు నేనుగా మిగిలిపోయాను కానీ, నా కంటూ ఏమీ లేదు. అయినా ఎవరూ ఎవరినీ పట్టించుకోని పట్నవాసపు ఇరుకు బ్రతుకుకంటే, ఒకరి కొకరు తోడు అనుకునే ఈ పల్లె జీవనంలోనే సజీవ సౌందర్యం ఉందేమో అన్న ఆశతో తరలించడం జరిగింది.

ఆలోచనలతో పావుగంట గడిచాక, అలుపు కొద్దిగా తీరినట్టయ్యింది.

ఊ రింకా అరమైలు దూరం ఉండవచ్చు. సుబ్రమణ్యానికి ఉత్తరం ముక్క రాసి పడేసి ఉంటే, స్టేజీ దగ్గరకు బండినో, ట్రాక్టర్‌నో పంపేవాడు. కాని నేను వాడి పట్ల ప్రవర్తించిన తీరుకి సిగ్గుపడి ఆ పని చేయలేకపోయాను. అందుకే శ్రమైనా సరే, నా యాతన ఏదో నేను భరించాలన్న నిర్ణయానికి వచ్చాను. ఆ కారణంగానే వాడికి ఉత్తరం రాయలేదు.



తిరిగి నా లగేజీని తీసుకుని నడక ప్రారంభించాను. వల్లవూ రోడ్డు కావడం వల్లనూ, అంతవరకూ అలుపు తీర్చుకున్న ఉత్సాహం వల్లనూ నడక వేగం హెచ్చింది. కాని కడుపులో దహిస్తున్న ఆకలి మాత్రం క్షణక్షణానికీ నీరసాన్ని పెంచుతోంది. అయినా చేయగలిగింది లేదు - నడవడం తప్ప.

అరఫర్లాంగు దూరం నడవగానే ఓ మనిషి ఎదురుగా వచ్చాడు. మొదట ఎవరో - ఈ ఊరివాడై ఉంటాడన్న ధ్యానలో అతన్ని వట్టించుకోకుండా ముందుకు సాగబోయాను. కాని అతనే నన్ను గుర్తు వట్టి - "పెద్దయ్యగారిలా ఉన్నారే!" అని స్వగతంగా అనుకుని - "ఉన్నారే ఏమిటీ? నా మతి మాడ... పెద్దయ్యగారే!" సంబరంగా అనుకుని - "దండా లయ్యగారూ!" అంటూ వచ్చాడు.

ఇంకాస్త వరిశీలనగా అప్పుడు చూశా నతన్ని. గతంలో నా ఇంట్లో పాలేరుగా చేసిన వెంకడు.

"ఏరా వెంకా! బాగున్నావా?" అడిగాను ఆనందంగా. చేతిలోని లగేజీని మరో చేతిలోకి మార్చుకుంటూ.

"బాగున్నా దొర! ఎన్నాళ్ళ కొచ్చారు? ఇన్నాళ్ళకు గుర్తొచ్చామా?" అంటూ చేతిలోని లగేజీని వద్దంటున్నా వినకుండా భుజం మీద కెక్కించుకున్నాడు.

"ఏరా వెంకా! తలంతా అలా ముగ్గుబుట్టలా తయారయ్యిందేరా? నా ముందు ను వ్వెంత పిల్లాడివి?" అన్నాను - వాడివంక పరిశీలనగా చూసి.

బోసినోటితో నవ్వాడు వెంకడు. "పోయే వయసే కాని వచ్చే వయను కాదు గదయ్యా! మీరు మాత్రం ఇక్కడ ఉండగా ఎట్టా వుండేవోరు? సీమ దొరల్లే నాజూగ్గా... అందంగా... మ రిప్పుడే... శానా సిక్కిపోనారు." విచారంగా అన్నాడు వాడు.

వాడి ఆప్యాయతతో ఒళ్ళంతా పులకించిపోయింది. "ఇలాంటి మాటలు వినక ఎన్నాళ్ళయ్యింది" అనుకున్నాను. "ఏరా వెంకా! ఊ రెలా ఉంది?" అనడిగాను.

"శానా మారిపోనాది పెద్దయ్యా! సర్కారోళ్ళు బడి పెట్టించినారు. నాలుగై దేళ్ళలో కాలేజీ గూడా తెరుత్తారంట. చిన్నయ్య కాలేజీకి పెసిడెంటు కావచ్చంట. అబ్బో... సెప్పాలంటే శానా వింత లున్నాయి. ఎన్నో యిచిత్రా లున్నాయి. నాలుగు సినేమా టాకీసులు కట్టించింట్రు. అందుల రెండు మన సిన్నయ్యగారివే! నే నెప్పుడన్నా ఎల్లితే, వూరికే ఎళతా సినిమాలకి." వాడి మాటలు అంతూ, దరి లేకుండా సాగిపోతున్నాయి.

నా ఆలోచనల్లో ఉండి వాడి మాటలు వినడం మానేశాను. అలాగే కొంత దూరం నడిచాము.

హఠాత్తుగా అడిగాడు వెంకడు - "అయ్యో! అడుగుదమని మరిసే పోయిన. అమ్మగా రేరి అయ్యా! నూడక శానాళ్ళయ్యింది. పెద్ద కొడుకుగారితో గాని వుండిపోయింట్రా ఏంది?"

నా మనసు స్తబ్దంగా మారిపోయింది - కౌసల్య ప్రసక్తి రావడంతో. కౌసల్య చనిపోతూ నాతో అన్న మాటలు గుర్తుకు వచ్చాయి. కళ్ళలో నీళ్ళు జలజలా రాలాయి.

"అదేంటయ్యా! అట్టా అయిపోయినవ్? పెద్దమ్మగారికి కోపం గాని వచ్చిందా ఏమి? రాలేదు ఈడికి."

"అవున్రా! కోపమే వచ్చింది. కోపం వచ్చి ఇక మీతో నే నెక్కడికీ రానని, తను ఒంటరిగా వెళ్ళిపోయిందిరా - ఈ లోకాన్ని విడిచిపెట్టి." నా గుండెలో సన్నగా నొప్పి ప్రారంభమయ్యింది.

ఈ గుండె ఏ ఆటుపోటుకీ తట్టుకోలేకపోతుం దీ మధ్య.

నిర్ఘాంతపోయాడు వాడు.

"అమ్మగారు సచ్చిపోనారా? ఎంత పని జరిగిపోనాది బాబూ!" అన్నాడు బాధగా.

"మరి చిన్నయ్యగారు...?"

ఈ లోకంలో ఎవరు తండ్రులు? ఎవరు కొడుకులు? ఈ భవబంధాలు ఇంత అర్ధరహితమని తెలిసికూడా మనిషి వాటి పట్ల ఎందు కంత ఆతృత పడతా డో అర్థం కాదు.

'వా డిక్కడ లేడ్రా! అమెరికాలో ఉన్నాడు డాక్టరుగా..." అన్నాను.

'అయ్యబాబోయ్ - యిదేశాల్లోనే? అయితే సిన్నయ్య మమ్మల్ని పూర్తిగా మర్సిపోనా డన్నమాట..." ఆశ్చర్యంతో వాడి కళ్ళు పత్తికాయ లయ్యాయి.

"వాడికి తల్లీ, తండ్రే గుర్తుకు లేరు. ఇక ను వ్వెంత?" మనసులో అనుకున్నాను. "అది సరే! ఎక్కడికిరా తీసుకెళ్తున్నావ్?" అనడిగాను. వాడి ఆలోచనల దారి పసిగట్టినట్టుగా.

"ఎక్కడి కేటి బాబూ! మన చిన్నయ్యగా రింటికి..." అన్నాడు వెంకడు.

టక్కున నా కాళ్ళు ఆగిపోయాయి. "సుబ్రమణ్యం ఇంటికా?" అన్నాను ఆగి.

## గడి-నుడి-14

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 గు | డ్ | ఫ్రై | 2 డే | ■ | 3 మా | ట | కా | రా |
| డి | ■ | ■ | 5 గ | ని | లో | ■ | ■ | జ |
| 6 గం | డి | 7 కో | ట | ■ | 8 కం | 9 చి | ■ | నీ |
| ట | ■ | ట | ■ | 10 రా | ■ | 11 వ | దం | తి |
| ■ | ■ | 12 లో | పా | యి | కా | రి | ■ | ■ |
| 13 అ | డ | పా | ■ | తీ | ■ | పా | ■ | 14 ఆ |
| ల | ■ | 15 గా | 16 రు | ■ | 17 ప | ట | ప | ట |
| వో | ■ | ■ | 18 సు | మ | తి | ■ | ■ | గా |
| 19 క | ళం | క | ము | ■ | 20 త | డ | బ | డు |

గడి-నుడి-14కు సరియైన సమాధానాలు రాసినవారు:

విశాల రామకృష్ణయ్య, జోశ్యుల కనకదుర్గ, అయ్యంకి రవిశంకర్, మెట్లపల్లి భాగ్యలక్ష్మి [విజయవాడ], పెనుమర్తి శ్రీనివాస్, వుల్లావంతుల వేంకట సుబ్బారావు [పాలకొల్లు], చెన్నుపాటి కృష్ణమూర్తి [మాచర్ల], టి. ఎస్. రఘురాం, దుగ్గరాజు రమణ [సికింద్రాబాదు], మైనంపాటి సీత, కుప్పా సీతామహాలక్ష్మి, కాటూరి సూర్యప్రకాష్, నారవరాజు సీతాలక్ష్మి సత్యనారాయణ, ఎస్. పుష్పవల్లి [బెంగుళూరు], కర్రి మల్లికార్జునశాస్త్రి [పులివెందుల], సిండికేట్ బ్యాంకు ఉద్యోగుల బృందం [బ్రహ్మదేవం], కె. ఏ. మణి, హరి శ్రీరామచంద్రశర్మ, దుగ్గిరాల కుసుమ, కె. ఎస్. ఎస్. ఎన్. శర్మ, వరిగి సత్యవతీ రాధాకృష్ణ [హైదరాబాదు], తిరునగరి వాసుదేవ్‌కుమార్ [గోదావరిఖని], కూచిమంచి అన్నపూర్ణ [కృష్ణాదేవిపేట], ఏ. సుబ్బలక్ష్మి [కోయంబత్తూరు], యద్దనపూడి పూర్ణసుధాకర్ [నిర్మల్], ఆర్. శ్రీనాథ్ భరద్వాజ్ [గుంటూరు], కె. వి. అరుణలత [రావికమతం], జోగన్నగారి పద్మాసుదర్శన్‌రెడ్డి, ఎన్. జగన్మోహనరావు [కరీంనగర్], భగ్వాన్ [లంకలకోడేరు], పబ్బిశెట్టి కాశీ విశాలాక్షి [అమ్మనబ్రోలు], భూపతి రాధ [అనంతపురం], తాండ్యాల రామచందర్ [చెన్నూరు], మాచిరాజు నాగరత్నా వళీదేవి [ఆదోని], కె. వై. ఎన్. సోమయాజులు [ఊడుమూడి], ఎస్. రమేష్, మాచవోలు శ్రీవల్లి, డా. శివభూషణం [కర్నూలు], కె. లోపాముద్ర [కామారెడ్డి], ఫ్లానింగ్ రీడర్స్ క్లబ్ [ఖమ్మం], నిష్ఠల శ్యామలాదేవి [తుని], కె. భీమశంకరం [హనుమకొండ], గొట్టుముక్కల రామకృష్ణ [కాకినాడ], ఏ. వామన్‌రావు [తాంసి], కూరపాటి యాకస్వామి [సూర్యాపేట], బి. విజయకుమార్ [టెక్కలి], జగతా చంద్రకళా రమణారావు [గుడివాడ], టి. ఎస్. ఎన్. మూర్తి [నందిగామ], బులుసు ఉదయభాస్కరం [కడప], కె. సుబ్బారావు [కోరాపుట్], నిట్టల శర్మ [నర్సాపురం], బసా రామారావు [యర్రవరం], గెద్దం సూరయ్య [వీరవరం], పోపూరి శ్రీనివాస్ [కొత్తగూడెం], ఎస్. దుర్గ [వరంగల్లు].

★

"అఁ..."

ఒక్క క్షణం తటపటాయించి - "వద్దురా! అక్కడికి మాత్రం వద్దు. ఇం కెక్కడికయినా తీసుకెళ్ళు" అన్నాను.

"ఎందుకు బాబూ!" అమాయకంగా అడిగాడు వెంకడు.

ఏమని చెప్పను వాడికి? నా తమ్ముడని చూడకుండా వాడికి నే చేసిన ద్రోహం గురించి చెప్పనా? డబ్బుకోసం ఒకనాడు గొంతుమీది కత్తిలా ప్రవర్తించిన నా నైజాన్ని వివరించనా?

"అవన్నీ ఇప్పు డెందుగ్గానీ, ముందుగా వాడి ఇంటికి వెళ్ళే ప్రయత్నం మాత్రం మానెయ్. న న్నింకెక్కడికయినా తీసుకెళ్ళు. మరేం మాట్లాడకు..." అన్నాను కాస్తం కోపాన్ని మిళితం చేసి.

"మరయితే మా ఇంటి కెళదామా బాబూ?" అన్నాడు భయం భయంగా.

"అలాగే వెళదాం పద..." అంటూ వాడి వెనుక నడక సాగించాను.

ఇద్దరం కలసి వాడి ఇంటివైపు దారికి మళ్ళాం.

** ** **

వెంకడి ఇంట్లో తలదాచుకున్న మరునాటి కంతా ఊళ్ళో వా ళ్ళందరికీ నేను వచ్చానన్న సంగతి తెలిసిపోయింది.

అంత నన్ను వలకరించి పోతున్నారు ఆప్యాయంగా. వా రందరి మనసుల్లో నా కింకా స్థానం ఉన్నందుకు ఆశ్చర్యం, ఆనందం కలిగాయి.

ఆ సాయంత్రం సుబ్రమణ్యం, అతని వెంట వని వదిహేనుమంది పెద్దమనుషులు వచ్చారు. వారంతా వాడిమీద గౌరవం కొద్దీ వచ్చారు గానీ, నామీద అభిమానంతో వచ్చారని నే ననలేను.

పావుగంట గడిచాక - "మీ రంత వెళ్ళండి! నేను మా అన్నయ్యతో కాసేపు మాట్లాడి వస్తాను" అని చెప్పాడు వా రందరికీ.

వారంత లేచి మా ఇద్దరి దగ్గరా సెలవు తీసుకుని వెళ్ళిపోయారు.

"ఇంటికి రాకుండా ఇక్క డెందుకున్నా వన్నయ్యా?" అడిగాడు సుబ్రమణ్యం నన్ను.

సమాధానం చెప్పలేదు నేను. ఆ ఇంటి మొహం చూసే అధికారం గానీ, అర్హత గానీ నాకు లేదు. ఈనాడు ఆ ఇంటికి రాలే దెందుకు? అని ప్రశ్నిస్తే ఏమని సమాధానం చెప్పను?


"ఎందుకనో అక్కడికి రావా లనిపించలేదురా!" అన్నాను చివరికి ఏమనాలో తేచక.

"ఇలా అంటున్నానని ఏమీ అనుకోకు! ఇక్కడ ను వ్వుండడంవల్ల నా కెంత చిన్నచూపో తెలుసా?" అన్నాడు వాడు బాధగా.

ఆశ్చర్యంతో నా కళ్ళు విశాల మయ్యాయి. "నేను ఇక్కడ ఉండడంవల్ల వాడికి నామర్దానా? ఈ ఊరికి రావడంవల్ల నీకు నామర్దా?" అన్నాను అనుమానంగా.

"కాదు! మన దగ్గర పని చేసిన పాలేరు ఇంట్లో ఉండడం..." "ఏం ఉండకూడదా?"

"ఉండకూడదని కాదు. ఒక్కగా నొక్క అన్న...




పట్నం నుంచి వస్తే నేను నా దగ్గర ఉంచుకోకపోవడం నాకు అవమానం కాదా?" నిన్ను చేరదీసి సేవ చేయలేని నాకు ఊరి ప్రజలని ఉద్ధరించే హక్కు ఎక్కడిది?" అన్నాడు వాడు.

వాడి మంచితనం ముందు నా అహంభావం తల వంచినట్టుగా నా తల వంగిపోయింది.

"బాగుం దన్నయ్యా! ఎప్పుడో పాతిక సంవత్సరాల కిందటి సంగతి తలచుకుని బాధపడుతున్నావు గానీ, అసలు నాకు ఆ విషయాలే జ్ఞాపకం లేవు. నీ ఆస్తి నువ్వు అమ్ముకున్నావు గానీ, దాంట్లో నన్ను బాధపెట్టడం ఏముంది? ఏ ఆస్తయినా అయిన కాడికి అమ్ముకోవాలని ఎవరూ చూడరు. ఎంతో కొంత ఎక్కువ ధరకు అమ్మాలని ప్రయత్నిస్తారు. అలాగే నువ్వు. అయినా ఈ రోజు నిన్ను పోషించలేని స్థితిలో లేను కదా! నువ్వు బాధపడడానికి. నీవల్ల నేనేమీ దరిద్రుడ్గా మారిపోలేదు. నీ ఆస్తి నా ఆస్తిలో కలిశాక నా కీ ఊళ్ళో హోదా, అంతస్తూ పెరిగాయి. దాంతోపాటుగా ఆస్తి పెరిగింది. ఈనా డిలా పెద్దమనిషిగా ఉన్నానంటే కారణం ఆనాటి నీ ఆస్తి, నా ఆస్తిలో కలవడంవల్లే అనుకుంటున్నాను. ఇందులో నువ్వు నా కేదో ద్రోహం చేశావని బాధపడడంలో అర్థం లేదు. దయచేసి మన ఇంటికి వెళదాం. ఇంట్లో మీ మరదలు కూడా నువ్వు ఇక్క డున్నావని తెలిసి బాధపడింది. అందులోనూ వదిన దూరమైన ఈ సమయంలో ఆత్మీయుల మధ్య ఉండడంవల్ల ఆ బాధకు కొంత ఉపశమనం కలక్కపోదు." చాలాసేపు మాట్లాడినందువల్ల ఆయాసంగా ఆగిపోయాడు వాడు.

నిన్న ఈ ఊరికి వచ్చిన సమయంలో నా మనసులో నే ననుకున్న మాటలే నాలో ప్రతిధ్వనిస్తున్నాయి.

ఈ ఊళ్ళో నా కెవరూ తోడు లేరనుకుంటే, నా పాలేరు నా కాశ్రయ మిచ్చాడు. తమ్ముడి నిరాదరణకు గురి కావలసి ఉంటుందనుకుని బాధ పడుతుంటే, వాడి ఆప్యాయత గుండెల్లో అమృత వర్షాన్ని కురిపిస్తోంది. గ్రామస్థులకు జ్ఞాపకం ఉండను - అనుకుంటే వారి వలకరింపులు నాలో జీవాన్ని పోస్తున్నాయి.

నా అంతరంగంలో ఆలోచనలు కదులుతుండగానే, సుబ్రమణ్యం వెంకడిని పిలిచి చెప్పాడు. "పెద్దయ్యగారి సామాను అంత తీసుకెళ్ళి ఇంటి దగ్గర ఉంచిరా! ఒరే వెంకా! అమ్మగారు నీ పెళ్ళాని కో కోక ఇస్తామన్నారు. వచ్చేటప్పుడు తెచ్చుకో" అనేసి - "లే అన్నయ్యా! వెళదాం" అంటూ లేచాడు.

చేసేదేం లేక వాడిని అనుసరించాను.

** ** **

ఇంటికి చేరుకున్నాక సుబ్రమణ్యం భార్య, నా మరదలు అయిన సరస్వతి వలకరించింది - "బాగున్నారా బావగారూ!" అంటూ.

సమాధానం చెప్పలేదు నేను - సిగ్గుతోనూ, అవమానంతోనూ.

"అక్కయ్యగారు చనిపోయిన సంగతి మా కసలు తెలియనే లేదు. నిన్న వెంకడు వచ్చి మీ విషయం తెలియచేసేవరకూ" అంది తిరిగి.

చిన్నమ్మాయి చెంబుతో మంచినీళ్ళు తెచ్చింది కాళ్ళు కడుక్కుందుకు.

కాళ్ళూ, చేతులూ కడుక్కుని మంచంమీద కూర్చున్నాను - విశ్రాంతిగా.


"పెద్దాడు ఎక్క డున్నాడు? ఏం చేస్తున్నా డన్నయ్యా?" అడిగాడు సుబ్బులు.

"వాడి గురించి చెప్పడానికి భారతమంత కథ ఉంది. ఒక్క మాటలో చెప్పాలంటే - వాడు ఉన్న ఊరినీ, కన్నవారినీ పూర్తిగా మరిచిపోయి, విదేశీ సంస్కృతి గొప్పదనుకుని వ్యామోహాలలో పడిపోయి అక్కడే స్థిరపడిపోయాడు." చెప్పాను నేను బాధగా.

"పోనీలే అన్నయ్యా! వాడయినా క్షేమంగా ఉన్నాడుగా! అది చాలు." నిర్మలంగా అన్నాడు వాడు.

మంచి మనసుకు అంత మంచిగానే కనిపిస్తుంది కాబోలు. అది చెడైనా అందులో మంచికోసం తరచి చూడడం వారి నైజం అనుకుంటాను.

ఒకప్పుడు నేనూ ఆ అజ్ఞానంలో పడి




కొట్టుకుపోయినవాణ్ణే. అప్పుడు తెలియలేదు. అక్కడంతా కృత్రిమమైన వాతావరణం నెలకొని ఉంటుందో. ఆ సమయంలో ఒకటే ఆలోచన, పట్నం పోవాలి... బాగా సంపాదించాలి అన్న ధోరణే కానీ, అక్కడి పరిస్థితుల పట్ల నా కున్న అవగాహన ఎంత, అక్కడి వారితో నా కున్న సంబంధా లెంత - అనే విషయాల పట్ల నాకు ఆసక్తే లేకపోయింది. అందుకే ఉన్న ఆస్తిని తమ్ముడికి అమ్మి దాంతో పట్నం వెళ్ళిపోయాను. తమ్ముడికి ఆస్తి అమ్మకం. జరిగినప్పుడు విపరీతమైన మనస్పర్థలు వచ్చాయి.

మొత్తం డబ్బు ఇప్పుడే ఇవ్వలేను. ఇప్పుడు నగం, మిగతా నగం వచ్చే ఏడాది ఇస్తాను" అన్నాడు వాడు.

"ససేమిరా వీల్లే"దన్నాను. "ఇస్తే అంతా ఒకటేసా రివ్వు, లేదా నే మరొకరి కెవరికైనా నా ఆస్తిని అమ్ముతాను" అన్నాను నేను కఠినంగా.

పెద్దల ఆస్తి ఇవతల వ్యక్తులకి వెళ్ళడం ఇష్టంలేక నానా తంటాలూ పడి, నా క్కావలసినంత, నే కోరిన ధరకే అమ్మకం జరిగింది.

ఆ సమయంలో ఇద్దరి మధ్యా తెలియని ఎన్నో వైషమ్యాలు తలెత్తాయి. అది జరిగాక వాడికీ, నాకు మధ్య సంబంధ బాంధవ్యాలు పూర్తిగా బెడిసికొట్టాయి.

నాలుగైదుసార్లు పట్నం వచ్చినప్పుడు నా ఇంటికి వాడు వచ్చాడు కానీ, నా కళ్ళకు గర్వపు పొరలు కమ్మి వాడిని సరిగా పలకరించకుండా, ఏ విషయం మాట్లాడకుండా తిప్పి పంపేవాణ్ణి. అలా కొన్నిసార్లు జరిగాక వాడు ఇక రావడం మానుకున్నాడు. ఆ సమయంలో నే నంతగా దాన్ని గురించి పట్టించుకోలేదు. పట్టించుకోవలసిన అవసరం కూడా నా క్కలగలేదు ఆ సమయంలో.

విధి చేతిలో కీలు బొమ్మలయిన మనుషులకే ఇంత పొగరు ఉంటే, ఇక తల రాతలని తారుమారు చేసే విధి కెంత గర్వం ఉండాలి?

పది సంవత్సరాలు గడిచేసరికి నా పెద్ద కొడుకు డాక్ట రయ్యాడు. ఇదంతా నా సంసారం పెరుగుతుందన్న సంతోషమే కానీ, పెరుగుట విరుగుట కొరకే నన్న సత్యం నా కప్పుడు స్ఫురించలేదు.

తరువాత వాడు ఏదో స్పెషలైజేషన్ కోర్సు చదవాలని పట్టుపట్టడంతో, విదేశాలకి పంపక తప్పింది కాదు. అప్పటి నుంచి ప్రారంభమయ్యాయి నా కష్టాలు.

విదేశాలకు వెళ్ళినవాడు విజ్ఞానాన్ని సంపాదించుకుని వస్తా డనుకుంటే, దాంతో పాటు విదేశీ అమ్మాయినీ, విదేశీ సంస్కృతినీ వెంట బెట్టుకుని వచ్చాడు. అదేమంటే - "ప్రేమించుకున్నాం" అని చెప్పాడు. ప్రేమ మహిమ ఏమిటో కానీ, దానికి విదేశీయులు - స్వదేశీయులు అన్న తేడా ఉండదు. కోరిక కలిగిన అబ్బాయిల్ని కొంగున ముడేసుకోగలిగితే దానికి యువత పెట్టుకున్న పేరు 'ప్రేమ.' ఆ దిగులుతోనే నా భార్య మరణించింది కొన్నాళ్ళకి. ఆమె దూరం కావడంతో నా బ్రతుకు దుర్భరమైంది. దాంతోపాటు వ్యాపారం దెబ్బతిన్నది. సరిగ్గా ఈ సమయంలోనే వాడు డిస్పెన్సరీ ఓపెన్ చేసి రెండు చేతులా సంపాదించడం ప్రారంభించాడు. దాంతో నా కష్టాలు తీరుతా యనుకున్నాను గానీ, మరింత ఎక్కువయ్యాయని తరువాత తెలిసింది.

సంపాదన లేకుండా ఊరికే ఇంట్లో కూర్చున్న నాపైన ఈసడింపులు ప్రారంభమయ్యాయి. కన్నకొడుకే చులకనగా చూస్తుంటే నా బాధ ఎవరితో చెప్పుకోను? ఏమని చెప్పుకోను? ఎలా ఓదార్పు పొందను?

కొన్నాళ్ళ తరువాత - నిర్మొహమాటంగా చెప్పాడు వాడు - "వోల్డేజ్ హోంలో చేరుస్తా"నని.

సరిగ్గా నా అభిమానం దెబ్బతిన్నది ఆ క్షణంలోనే.

ఆరోగ్యం సరిగా లేని తల్లిదండ్రులంటే పిల్లల కెంత చులకన? అన్ని సంవత్సరాలూ తమకోసం కష్టపడిన వారికోసం కొన్ని సంవత్సరాల పాటు వారిని భరించడం అంత సాధ్యం కాని విషయమా వారికి?

అన్ని సంవత్సరాలు వారిని పోషించినందుకూ, వ్యక్తులుగా తీర్చిదిద్దినందుకూ కృతజ్ఞత లేకపోతే పోనీ! కనీసం జన్మ నిచ్చినందుకైనా తల్లిదండ్రులకు ఋణపడి ఉన్నామని వీ రెందు కనుకోరు? తల్లిదండ్రుల ఆస్తి తప్ప అవస్థలు వీరికి పట్టవా?

నా కొడుకు మాత్రమే ఇలా ఉన్నా డనుకోవడానికి వీల్లేదు. చాలామంది తల్లిదండ్రుల పరిస్థితి దాదాపు అంతే! కన్నపిల్లల నిర్లక్ష్యభావం ప్రతి తల్లినీ, తండ్రినీ క్రుంగదీస్తోంది.

ఇక అక్కడుండడం శ్రేయస్కరం కా దనిపించింది. కాని ఎక్కడికి వెళ్ళాలో తెలియని పరిస్థితి. చాలాకాలం ఆలోచించిన పిమ్మట - నాకు తోచిన ఊరు ఈ నా జన్మస్థలం.

మనిషి ఎంత అహంకారపూరితుడైనా, ఎంత దుర్మార్గుడైనా చనిపోతే చివరకు అక్కున చేర్చుకునేది నేల తల్లి అయితే - ఎంత దూరం వెళ్ళిపోయినా, ఎన్ని రాజ్యాలు ఏలగలిగినా కన్నతల్లిలా ఆదరించగలిగేది కేవలం ఉన్న ఊరే అన్న నిర్ణయానికి వచ్చి, తిరిగి నా ఊరికి బయలుదేరాను.

ఇక్కడ... నా పరిస్థి తేమిటి - అనుకుంటూ వచ్చాను కానీ, పరవాలేదు. నాకు కావలసిన వారు - ఆ పట్నవాసంలో కంటే ఇక్కడే ఎక్కువగా ఉన్నారు. నా మంచి కోరుకునే వారు అక్కడికంటే ఇక్కడే చాలామంది ఉన్నారు.

ఈ నిశ్చింత చాలదూ... నేను హాయిగా చనిపోవడానికి?

ఈ సంతృప్తి చాలదూ... నా ఆత్మ శాంతించడానికి?

★

బాలలకు విజ్ఞానంతోపాటు వినోదాన్నీ అందించే సరదా ట్రిక్కులు

డాక్టర్ మహీధర నళినీమోహన్‌గారి

'హమేషా తమాషా'

వచ్చే సంచికలో ప్రారంభం